అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 30 జనవరి 2024 పేజీలు : 04

ఎమ్మెల్యే భూ అక్రమాలపై సమగ్ర విచారణచేయించాలి

జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల మీడియాతో మాట్లాడుతున్న గోనుగుంట్ల

- ఎకరంకు 10 లక్షలు కప్పం కట్టాల్సిన దుస్థితి ఉంది
- 3 నుండి 4 వేల కోట్ల అక్రమాస్తులు వెనకేసుకున్న వైనం
- కలెక్టర్‌కు గోనుగుంట్ల ఫిర్యాదు

శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 29, ప్రభాతవార్త ప్రతినిధి: ధర్మవరం నియోజకవర్గం అక్రమాలకు, అధర్మానికి అడ్డగా మారిందని, గత 4 సంవత్సరాల 9 నెలల కాలంలో జరిగిన భూ కుంభకోణాలపై పూర్తి స్థాయిలో సమగ్ర దర్యాప్తు చేయించాలని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ జిల్లాకలెక్టర్ పి.అరుణ్‌బాబును కోరారు. సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్ నందు జరిగిన స్పందన కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్‌ను కలసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం పాత్రికేయులతోమాట్లాడుతూ, ధర్మవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అరాచక పాలన సాగుతోందని, భూ కుంభ కోణాలన్నీ ఆయనకనుసన్నల్లో నడుస్తున్నట్లు ఆరోపించారు. నియోజకవర్గంలోని ముదిగుబ్బ మండలంలో 122.82 ఎకరాలలోని భూమిలో అక్రమ లేఔట్లు వేశారని, బత్తలపల్లి మండలంలో 92.10 ఎకరాలలో ఇదే తరహాలో లే ఔట్లు వేశారని, అలాగే చిగిచెర్ల, రేగాటిపల్లి సొసైటీకి చెందిన 398.22ఎకరాల భూమిని అనర్హులకు కట్టబెట్టారన్నారు. ఈ కుంభ కోణాలకు సంబంధించిఒక తహశీల్దార్, ఇద్దరు విఆర్‌ఓలు సైతం సస్పెండ్ కావడం జరిగిందని, ముదిగుబ్బ తహశీల్దార్ సస్పెండ అయ్యారన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి గతంలో ఇక్కడ పని చేసిన డిఎస్‌పి రమాకాంత్, సిఐ కరుణాకర్, చిన్నపెద్దయ్యల ద్వారా రైతులను బలవంతంగా ఎమ్మెల్యే ఇంటి వద్దకు తీసుకువచ్చి అక్కడికే సబ్ రిజిస్ట్రార్‌ను పిలుచుకువచ్చి మరీకోటి రూపాయల విలువ గల భూమికి రెండి నుండి మూడు లక్షలు ఇచ్చి దౌర్జన్యంగా భూములను లాక్కున్నారని, దాదాపు వెయ్యి ఎకరాల భూమి ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి పేదల నుండి లాక్కొని వాటిని ప్లాట్లుగా వేసి అమ్మకాలు చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ధనదాహానికి అధికారులు బలౌతున్నారని, ఎమ్మెల్యే చెప్పిన దానికి కళ్ళు మూసుకొని చేసిన అధికారులు నేడు బలౌతున్నారన్నారు. పోతుల నాగేపల్లి,కునుతూరుతదితర ప్రాంతాలలో 745 ఎకరాలను నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో సేకరించామని, ఆ నాడు రైతులకు ఎకరాలకు ఆరు లక్షల రూపాయల నగదు ఐదు సెంట్ల స్థలం ఇస్తామనిచెప్పడం జరిగిందని, నేడు ఆ భూములలో స్థలాలలనుప్రెస్ క్లబ్‌లో తమ నాయకులపై దాడి చేసిన వారికి,రౌడీలను ఇస్తూ వారిని పెంచి పోషిస్తున్నారన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ రౌడీలను తిరిమి భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేస్తామన్నారు. ఎమ్మెల్యే మాటలు విని పని చేస్తే అధికారులు జైళ్ళకు వెళ్ళాల్సి వస్తుందని హెచ్చరించారు. ధర్మవరం చెరువు అక్రమాలపై ఎన్‌జిటికి ఫిర్యాదు చేశామని, ఎమ్మెల్యే చేసిన అవినీతి అక్రమాలు బయటపెడతా మన్నారు. గత 4 సంవత్సరాల 9 నెలల కాలంలో ఎమ్మెల్యే దాదాపు 3 నుండి 4వేల కోట్లు అక్రమంగా సంపాదించుకున్నారని ఆరోపించారు.

అర్జీలను వేగంగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, జనవరి 29 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అర్జీలను స్వీకరించారు. ప్రజల నుండి అర్జీలు స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, నగరపాలక సంస్థ కమీషన్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్ నిదియాదేవి, ఆర్డీఒ గ్రంథి వెంకటేష్, సమ గ్ర శిక్ష ఏపిసి వరప్రసాద్, డిప్యూటి కలెక్టర్ ఆనంద్, డిఎల్‌డిఒ ఓబులమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి 450 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలను ఎలాంటి ఆలస్యం కాకుండా సకాలంలో వేగవంతంగా పరిష్కరించాలన్నారు. అర్జీల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్య ం పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. నాణ్యతగా అర్జీలను పరిష్కరించడం అత్యంత కీలకమని, రీ ఓపెన్ కాకుండా అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. పెండింగ్ వున్న అర్జీలను అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఒ అశోక్‌కుమార్‌రెడ్డి, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్‌రావు, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ఎల్‌డిఎం సత్యరాజ్, డిపిఒ ప్రభాకర్‌రావు, డిఎంహెర్‌ఒ డాక్టర్ ఈబి.దేవి, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, జిల్లా ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, హెచ్‌ఎల్‌సి ఎస్ఇ రాజశేఖర్, హెచ్‌ఎన్‌ఎల్‌ఎసి ఎస్ఇ దేశేనాయక్, బిసి వెల్ఫేర్ డిడి కుషూ బ్‌కొఠారి, ఆర్‌అండ్‌బి ఎస్ఇ ఓబుల్‌రెడ్డి, డిటిడబ్ల్యుఒ రామాంజినేయలు, వికలాంగుల సంక్షేమశాఖ ఎడి రసూల్, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, బిసి కార్పోరేషన్ ఈడి సుబ్రమణ్యం, స్పందన తహశీల్దార్ మారుతి, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు బాలాజీ, పుణ్యవతి, ఈశ్వరయ్యశెట్టి, విశ్వనాథ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నాడు చంద్రన్న బీమాతో ధీమా, నేటి వైయస్ఆర్ బీమా ఒట్టిడొల్ల

సెల్ఫీని దిగుతున్న మాజీ మంత్రి కాలవ

రాయదుర్గం, జనవరి 29 ప్రభాతవార్త: నిరుపేద కుటుంబాల్లో ఆకస్మిక మరణాలు సంభవించినప్పుడు ఆప ద్బాంధవి లాగా చంద్రన్న బీమా ఆర్థిక భరోసా కల్పించిందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50 వారాల సెల్ఫీ చాలెంజిలో భాగంగా గుమ్మఘట్ట మండలంలోని కలుగోడు గ్రామంలో చంద్రన్న బీమా లబ్దిదారులతో 42వ సెల్ఫీ వీడియోను ఆయన సోమవారం విడుదల చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం 2014 -19మధ్య కాలంలో అనం తపురం జిల్లాలో ప్రమాదంలో, సహజంగా మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.242.50కోట్ల ఆర్థిక సహాయం అందించి ందన్నారు. సహజ మరణాలకు రూ.2లక్షలు, ప్రమాదంలో మృతి అందించి నిరుపేద లను తెలుగుదేశం ప్రభుత్వం ఆదుకొనిందన్నారు. తప్పుడు హామీలు, ఆపద్ద పు వాగ్దానాలతో గెలిచిన జగన్‌మోహన్‌రెడ్డి చంద్రన్న బీమాను, వైయస్ఆర్ బీమాగా మార్చిదని ఆరోపించారు. చంద్రన్న బీమా ప్రీమియం కింద వైసీపీ ప్రభుత్వం తొలి ఏడాదిలో ఎక్కువ మందికి ఆర్థిక సహా యం అందిం దన్నారు. నాలుగున్నరేళ్ల వైసీపీ హయాంలో జిల్లాకు వైయస్ఆర్ బీమా కింద కేవలం రూ.58కోట్లు మాత్రమే ఇచ్చారన్నారు. వైయస్ఆర్ బీమా తుతూ మంత్రంగా అమలవుతోందన్నారు. కేవలం కుటుంబ పెద్ద మరణిస్తే మాత్రమే బీమా వర్తిస్తుందని వైసీపీ చెబుతోందన్నారు. తాను ఇటీవల డి.హీరేహాళ్ మండలంలోని సోమలాపురం గ్రామంలో క్షేత్ర స్థాయిలో పర్యటి ంచినప్పుడు ఒక కుటుంబం తమకు బీమా అందలేదని చెప్పి ందన్నారు. ఆ గ్రామంలో కురుబ లేపాక్షి అనే పా తికేళ్ల యువకుడు విద్యుత్ షాక్‌తో మరణిస్తే ఇంత వరకు వైయస్ ఆర్ బీమా కింద ఆర్థిక సహాయం అందలే దన్నారు. అతని తండ్రికి కంటిచూపు లేద న్నారు. ఆ కుటుంబంలో సంపా దించే వ్యక్తి చనిపోయినా వైయస్ఆర్ బీమా వర్తించలేదన్నారు. వైసీపీ పాలన లో అర్హులకు సైతం వైయస్ఆర్ బీమా రాకపోవడంతో అనేక కుటు ంబాలు ఆర్థిక సహాయం అందక ఇబ్బంది పడుతున్నాయన్నారు. టిడిపి హ యాంలో రాయదుర్గం నియోజకవర్గంలో చంద్రన్న బీమా ద్వారా రూ. 12.60కోట్లు ఆర్థిక సహాయం అందించారన్నారు. గుమ్మఘట్ట మండలం లోని కలుగోడు గ్రామంలో పిడుగుపడి అయిదుగురు మరణిస్తే ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం ఇచ్చి తెలుగుదేశం ప్రభుత్వం ఆదుకొ నిందని ఆయన గుర్తు చేశారు. ఇలాంటి పథకాలు కొనసాగాలంటే ఈ రాష్ట్రానికి టిడిపి-జనసేన కూటమి చాలా అవసరమని, అందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి టిడిపిని గెలిపించాలని కాలవ శ్రీనివవాసులు విజ్ఞప్తి చేశారు.

స్పందన అర్జీలను త్వరితగతిన పరిష్కరించండి

స్పందన అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

పుట్టపర్తి, జనవరి 29, ప్రభాతవార్త

ప్రతి సోమవారం నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమాల ద్వారా వచ్చే అర్జీలకు నాణ్యమై పరిష్కారాలను త్వరితగతిన అర్జీదారులకు చూపించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో జిల్లా కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, డిఆర్‌ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, గ్రామ, వార్డు సచివాలయాల అధికారి శివారెడ్డి, తదితరులు 284 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. అనంతరం స్పందన సమావేశ మందిరంలో మండల స్థాయి అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, స్పందన అర్జీలను నిర్ణీత కాలంలో పరిష్కారానికి కృషి చేయాలని, ఈ అంశంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో వాలంటీర్లదే కీలక పాత్ర అని, జిల్లా మండల స్థాయి అధికారులు కులగణన ప్రక్రియలో ప్రత్యేక చొరవచూపాలన్నారు. ఈ నెల 19 నుండి 28 వరకు వాల్ ఇంటర్‌లో సెక్రెటేరియట్ సిబ్బంది ఇంటింటా తిరిగి జిల్లా వ్యాప్తంగా 85% కులగణన సర్వే పూర్తి చేయడం జరిగిందని, అలాగే ఈ నెల 29 నుండి ఫిబ్రవరి 2 వరకు ఆయా గ్రామ, వార్డు పరిదిలోని సచివాలయాల్లో ఏవైనా కారణాల వల్ల మిగిలిపోయిన కుటుంబాల సర్వేకు సంబంధించి వివరాలు నమోదు చేసుకొనే అవకాశం ఉందన్నారు. ఫిబ్రవరి 2 నుండి 15 వరకు కులగణన డేటాను పరిశీలించి జాబితా సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. పంచాయతీ రాజ్, నీటి పారుదల శాఖకు సంబంధించిన పెండింగ్ పనులను కూడా పూర్తి చేయాలని, జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా ఓటర్ల తుదిజాబితా తర్వాత మరికొంత అవకాశం ఇచ్చినప్పటికీ లోపాలు సరిదిద్దక పోవడం సరికాదన్నారు. విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వార్త దినపత్రికల్లో వస్తున్న కథాలపై సంబందిత అధికారులు స్పందిస్తూ ఎలాంటి తప్పులు లేకుండా వారంలోగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యగా పెండింగ్‌లో ఉన్న 6,7,8 క్లైమ్‌లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. బిఎల్‌ఓలు, విఆర్‌ఓలు, ఎఇఆర్‌ఓలు ప్రత్యేక చొరవ చూపాలని, బదిలీల కారణంగా వెళ్ళే అధికారులు ఈ ప్రక్రియను

ఈవిఎం అవగాహన కేంద్రం దృశ్యం

పూర్తిచేయాలన్నారు. సంయుక్త కలెక్టర్ మాటాల్డఉతూ, నేటి వరకు వచ్చిన ఇంటి పట్టాల వివరాలను లాగిన్ అప్‌లోడ్ చేయాలని, అలాగే స్థలాల హద్దులు రిజిస్ట్రేషన్,మ్యాపింగ్ ప్రక్రియ పనులకు చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈవిఎంలపై అవగాహన

ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవిఎం) లపై ప్రజలకు విస్తృతంగా అవగాహనకల్పించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న ప్రజలకు సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది ద్వారా అవగాహనపెంచుకొని అనుమానాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోకలెక్టర్ ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ మైనుద్దీన్, జగన్నాథ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యావంతులు రాజకీయాల్లోకి వస్తే..

విలువలతో కూడిన పాలన అందిస్తారు

- విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చు కోవాలి - అవగాహన సదస్సులో టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట

కదిరి, జనవరి 29 ప్రభాతవార్త

విద్యావంతులు రాజకీయాల్లోకి వస్తేనే విలువలతో కూడిన పరిపాలన అందిస్తారని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక అమృత పంక్షన్‌హాల్‌లో టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నాయకత్వ లక్షణాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్, బ్లూమూన్ విద్యా సంస్థల చైర్మన్, జనసేన పార్టీ నాయకులు మంచి శివశంకర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలను అలవర్చు కోవాల న్నారు. విద్యార్థులు సమయపాలనపాటిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంద న్నారు. అందుకు అనుగుణంగా 24 గంటలు కష్టపడి పనిచేసే తీరుపై మన భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి ముందుకు పోవాలన్నారు. ప్రస్తుత సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం ఆధునిక టెక్నాలజీ నడుస్తుందని, గతంలో తాము చదువుకున్న సమయంలో టెలివిజన్ చూసే పరిస ్తితి లేదని, కేవలం రేడియో సమాచారంతోనే దేశంలో జరుగుతున్న సమాచారాం తెలుసుకునే వారమన్నారు. అప్పటోల క్రికెట్ సైతం రేడియోలో వినే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం మారుతున్నపరిస్థితుల్లో భిన్న పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇప్పటి యువతీ యువకులు మొబైల్‌లోనే అన్ని తెలుసుకునే టెక్నాలజీ వచ్చిందని యువత విద్యలోరాణిస్తే అన్నిరంగాల్లో రాణించినట్లేనని ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబునాయుడు నాయకత్వంలో పని చేయడం తనకు గర్వించ దగ్గ విషయమన్నారు. చదువుకున్న యువత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

పివికెకె డిప్లోమా కళాశాలలో ఘనంగా స్వాధ్యాయ-2024

సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న జాయింట్ కలెక్టరు కేతన్‌కార్గ్

నమూనాలను ఆసక్తిగా తిలకిస్తున్న వివిధ కళాశాలల విద్యార్థులు

అనంతపురం, జనవరి 29, ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం నగరంలోని స్థానిక రుద్రంపేట వద్ద గల పివికెకె డిప్లొ మా కళాశాలలో స్వాధ్యాయ-2024 పేరిట మూడు రోజుల జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ సోమవారం ఘనంగా ప్రారంభమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టరు, అడిషనల్ జిల్లా మెజిస్ట్రేట్ కేతన్ గార్గ్, ఎస్కే యూ ప్రొఫెసర్ వెంకటరమణ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో వైజ్ఞా నిక అభభిలాషను, అన్వేషణా దృక్పథంను పెంపొందించుటకు ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్‌లు ఎంతో దోహదపడుతాయని అన్నారు. శ్రీబాలాజి విద్యా సంస్థల చైర్మన్ డాక్టరు పల్లె వెంక టకృష్ణ కిషోర్ మాట్లాడుతూ చిన్న తనం నుంచే విద్యా ర్థుల శాస్త్రీయ దృక్ప థంగా పెంపొందింపంచుకోవాలని అన్నారు. భవిష్య త్తులో ప్రజల అవసరాలను తగ్గట్టు శాస్త్ర సాంకేతికతను కొత్త పుంతలు తొక్కి ంచాలని ఆకాంక్షించారు. డిప్లొమా విద్యతో ఉజ్వల భవిష్యత్తు ఉందని తెలిపారు. డిప్లొమా కళా శాల ప్రిన్సిపాల్ వైభవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్వాధ్యాయ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నమని అన్నారు. ఇక్కడ విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు రాష్ట్రా స్థాయి పోటీలలో బహుమతులు సాధిస్తున్నారని అన్నారు. ఈ సంవత్సరం కూడా 151 నమూ నాలు ప్రదర్శ నకు వచ్చాయని తెలిపారు. వీటిని చూడడానికి దాదాపు 3000 మందికి పైగా వివిధ కళాశాలలు, పాఠశా లలకు చెందిన విద్యార్థులు విచ్చేస్తు న్నారని తెలిపారు.

స్వాధ్యాయ -2024లో ముఖ్య నమూనాలు : బయోగ్యాస్ ప్లాంట్, మరుగునీటి శుద్ధి ప్లాంట్, ఆటోమేటిక్ ఇరిగేషన్‌తో పాటు మోకానిక్ వాషింగ్ మిషన్, ఆల్ ఇన్ వన్ ఫ్లోర్ క్లీనర్,అల్ట్రా బ్రోకింగ్ సిస్టం మైడ్రాలిక్ కార్ పార్కింగ్, మినీ ఎయిర్ కూలర్, డిస్టెన్స్ మీటర్, నియో లైట్ ద్వారా వైఫై నియంత్రించబడుతుంది. ఈ కార్యక్రమంలో యజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, అకడమిక్ డీన్ డాక్టరు సంతోష్ కుమార్ రెడ్డి, ఎస్‌బిఎల్‌జె కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బారావు, ఎగ్జిక్యూటివ్ మేనేజరు ఎం.అనురాగ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన లేపాక్షి ఆలయ చైర్మన్

లేపాక్షి, జనవరి 29 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి, రాయ లసీమ రీజినల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తిరుప తిలో లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రా మానందన్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ చైర్మన్‌గా తనకు అవకాశం కల్పిం చినందుకు మంత్రికి పుష్ప గుచ్చం అందచేసి అభినందనలు తెలిపా రు. ఈ సందర్భంగా మంత్రితో లేపాక్షి దుర్గా ఆలయం అభివృద్ధి కోసం సహ కారం అందించాలన్నారు. లేపాక్షి ఉత్సవాలను నిర్వహిం చేం దుకు అవస రమైన చర్యలు చేపట్టాలని కోరారు. అదే విధంగా జటాయువు మోక్ష ఘాట్ పనులను పున రుద్ధరణ చేసే విధంగా చర్యలు తీసు కోవాలని మంత్రి పెద్దిరెడ్డి ని కోరారు. ఆలయ అభివృ ద్ధిలో మీ సహాయ సహ కారాలు ఎల్లవేళలా వుండాలని లేపాక్షి ఆలయ చైర్మన్ రామా నందన్ మంత్రిని కోరారు.

మంత్రి పెద్దిరెడ్డికి పుష్పగుచ్చం అంద చేస్తున్న లేపాక్షి ఆలయ చైర్మన్ రామానందన్

షర్మిల పర్యటనతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోష్..

రఘువీరారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన నాగమణి, బిసి నాగరాజు

అనంతపురం, జనవరి 29 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏపిపిఎస్సీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా పర్యటన కాంగ్రెస్ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని నింపినట్టు అయింది. రాష్ట్ర విభజన అనంతర పరిణామాల తర్వాత కాంగ్రెస్ పార్టీ దిగజారి పోతూరు వచ్చింది. కాంగ్రెస్ పార్టీ తరపున పెద్ద కార్యక్రమాలు నిర్వహించలేని పరిస్థితి నెలకొని ఉండేది. పార్టీలో అంటిపెట్టుకున్న కొందరు కార్యకర్తలు అడపాదనప కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో పిసిసి అధ్యక్షురాలుగా షర్మిల కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు చేపట్టిన తర్వాత కొద్ది రోజుల్లోనే అనంతపురం జిల్లా పర్యటన పెట్టుకుని ఇక్కడికి వచ్చారు. ఆదివారం రాత్రి అనంతపురంలో జరిగిన ఉమ్మడి అనంతపురంజిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశానికి దాదాపుగా మూడు నుంచి నాలుగు వేల మంది నలుమూలల నుంచి తరలివచ్చారు. సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీకి జిల్లాలో ఇదే పెద్ద సమావేశంగా చెప్పవచ్చు. దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కుమార్తెగా ఆమె ఇక్కడికి రావడం పార్టీ కార్యకర్తల్లో జోష్ నింపిందని చెప్పవచ్చు. కాంగ్రెస్ పార్టీ అంటే ఇప్పటికీ ఎంతో ఇష్టపడే నాయకులకు క్యాడర్‌కు ఇది నిజంగా కొంత శక్తిని ఇచ్చిందని చెప్పవచు . షర్మిల రాకతో చాలా రోజుల తర్వాత అనంతపురంనగరంలో కాంగ్రెస్ పార్టీ పెద్ద ర్యాలీగా నాయకులు కార్యకర్తలతో నగరం నడిబొడ్డున ఉన్న లలిత కళాపరిషత్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి తరలివచ్చారు.నిజంగా షర్మలకు అనంతపురం నగరంలో ఘనస్వాగతం లభించిందని చెప్పవచు . పార్టీ క్యాడర్ ఆమెకు ప్రేమతో గజమాల వేసి అపూర్వ స్వాగతం పలికింది. అనంతపురం నగరంతోపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కొత్త ఉత్సాహాన్ని నింపడంతో పాటు పార్టీ వైపు క్యాడర్‌ని ఆకర్షించే విధంగా షర్మిల పర్యటన ఉపయోగపడింది అని చెప్పవచ్చు. ఇదిలా ఉండగా అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్ సమీపంలో ఉన్న ఒక హోటల్‌లో వైయస్ షర్మిల విడిది చేసింది.సోమవారం ఉదయం కడప జిల్లా పర్యటనకు వెళ్లే సమయంలో వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో కొందరు కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ కండువా కప్పుకోవడం గమనార్హం. అనంతపురం జిల్లా రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేకత ఉన్న బిసి నాగరాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన బిసి నాగరాజు వైసీపీలో చేరారు. అయితే వైసీపీ తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని వైసీపీకి గుడ్‌బై చెబుతున్నట్లు బిసి నాగరాజు ఇటీవల ప్రకటించాడు. సోమవారం రోజు బిసి.నాగరాజు కాంగ్రెస్ పార్టీకి రావడంతో మళ్లీ సొంత గూటికి వచ్చినట్లు అయింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్‌కమిటీ సభ్యులు జంగా గౌతమ్ బిసి.నాగరాజుకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. అనంతపురం నగరానికి చెందిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నాగమణి అనే మహిళలకు సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాగమణి రాజకీయాల్లోకి కొత్తగా వచ్చినట్లు తెలుస్తోంది. నాగమణికి రెండు పెట్రోల్ బంకులు ఉన్నట్లు, ఆర్థికంగా బాగున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ శైలజానాథ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, సీనియర్ న్యాయవాది ఆదిశేషారెడ్డి పాల్గొన్నారు.

పార్టీనేతలతో తలారి రంగయ్య సమావేశం

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 29 ప్రభాతవార్త

ఎన్నికల సమరానికి సిద్ధం అంటూ.. వైఎస్ఆర్‌సిపి నిర్వ హిస్తున్న సమర శంఖారా వం సభకు సంబంధించి కళ్యాణ దు ర్గం నియోజకవర్గ కేంద్రం లోని వైఎస్ఆర్‌సిపి కార్యాలయం (సరో జ కాంపౌండ్)లో అనంత పురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కళ్యాణదుర్గం మున్సిపా లిటీ, చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, ఆర్‌పిలు, గృహ సారథు లు, సచివా లయ కన్వీనన్లు, అనుబంధ

02ATP29_02ATP29.qxd 29-01-2024 PM 11:18 Page 1

నూతన కమిటీ బాధ్యతల స్వీకరణ

సంఘం కార్యాలయంలో కొత్త కమిటీ

హిందూపురం, జనవరి 29 ప్రభాతవార్త

హిందూపురం సాధుచెట్టి సంఘం నూతన కమిటీ సోమవారం బాధ్యతలు తీసుకున్నట్లు వెల్లడించింది. రైల్వేరోడ్డులోని గరిడి గణేష్ వద్ద సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నంజుండప్ప చేతుల మీదుగా పదవి బాధ్యతలు తీసుకున్నట్లు అధ్యక్షులు జెఇ వెంకటస్వామి, ఉపాధ్యక్షులు జి.సి శ్రీధర్ ప్రకటించారు. ఈ సందర్భంగా మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటన మేరకు సంఘం లావాదేవీలపై ఎవరికైనా అపోహలు వుంటే నిరభ్యంతరంగా కులస్తులు కార్యాలయానికి వచ్చి పరిశీలించుకోవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్, సంయుక్త కార్యదర్శి టివిఎన్ రాజు, కోశాధికారి లక్ష్మీ ప్రసాద్, తదితరులతో పాటు జిసి సురేష్, మున్సిపల్‌మాజీ చైర్మన్ అనిల్ కుమార్, వేణుగోపాల్, మంజునాథ్, త్రిమూర్తి, వెంకటప్ప, జిసి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సమావేశానికి సిడిపిఓ

సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ

అగళి, జనవరి 29 ప్రభాతవార్త

ఇటీవల 40 రోజులపాటు అంగన్‌వాడీ ఆయాలు, కార్యకర్తలు తమ డిమాండ్ల సాధన కోసం వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేసి చివరకు ప్రభుత్వంతో చర్చలు సఫలం అవడంతో నాలుగు రోజుల క్రితం నిరసనను విరమించారు. సిడిపిఓ నాగమల్లేశ్వరి అంగన్‌వాడీ సెక్టార్ సమావేశానికి హాజరై ప్రసంగించారు. తప్పకుండా ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త వేళకు విధులకు హాజరు కావాలని అంగన్‌వాడీ చిన్నారులతోపాటు బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని సిడిపిఓ తెలిపారు. ఇప్పటి వరకు అంగన్‌వాడీలపై ఎలాంటి సమస్య లేదని భవిష్యత్తులో కూడా మీ పనితీరు ఇలాగే ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ లీలావతి పాల్గొన్నారు.

వృత్తి విద్యాకోర్సుల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు

- ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ జి.ఓబులపతి

పాఠశాల వృత్తి విద్యార్థుల దృశ్యం

అమరాపురం,జనవరి 29,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల యందు విద్యార్థులకు వృత్తి విద్యా కోర్సులపై అవగాహన కార్యక్రమాలను ప్రిన్సిపల్ జి.ఓబుళపతి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వృత్తి విద్యా కోర్సుల ద్వారా విద్యార్థులకు భవిష్యత్తులో స్వహం ఉపాధి పొందడానికి అవకాశం ఉందని పేర్కొన్నారు.వృత్తి విద్యా కోర్సులపై విద్యార్థిని విద్యార్థులు మెలుకవులు తెలుసుకోవాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ వృత్తి విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు అమరాపురం పరిధిలోని గార్మెంట్స్ ఇండస్ట్రీ యందు నైపుణ్య శిక్షణా తరగతులను పరిశిలించేందుకు గాను ఆదర్శ పాఠశాల విద్యార్థిని,విద్యార్తులు సందర్శించడం జరిగిందన్నారు. వృత్తి విద్యా ద్వారా మంచి శిక్షణ పోందడంతో ఎంతో మంది నేడు స్వయం ఉపాధి ద్వారా రాణిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుని క్రిస్టిన మాట్లాడుతూ ఈ పాఠశాలలో గత ఏడు సంవత్సరాలలో చదువు పూర్తి చేసుకోన్న విద్యార్థులలో కోంత మంది వృత్తి విద్యా నైపుణ ఉత్తీర్ణత సర్టిఫికెట్లతో పూర్తి స్థాయి మరియు తాత్కలిక ఉపాధి ద్వారా జీవనాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్టీమీడియా ఇన్స్ట్రక్టర్ మంజునాథ్, జె.వేణుగోపాల్, టిజిటి సోషల్ మరియు డి.రామసుబ్బయ్య, పిజిటి జువాలజీ పాల్గొన్నారు.

కర్ణాటక రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా

తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న రైతు సంఘం నాయకులు

పావగడ, జనవరి 29 ప్రభాతవార్త

పావగడ తాలూకా కడపలకెరె గ్రామంలో మహిళా రైతుపై పోలీసులు, సోలార్ కంపెనీ వాళ్లు కలిసి దౌర్జన్యం చేసిన సంఘటనను వ్యతిరేకిస్తూ సోమవారం కర్ణాటక రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం అధ్యక్షులు పూజారప్ప మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన అంబికా అనే మహిళలకు సంబంధించిన రెండు ఎకరాల భూమిని ఆమె బంధువులు పావగడ సబ్ రిజిస్టర్‌కార్యాలయంలో ఫోర్జరీ చేసి సోలార్ కంపెనీకి లీజుకు ఇచ్చారని దానిని ఖండించి సోలార్ పనులను తమ భూమిలో చేయకుండా అడ్డుపడిందని సోలార్ కంపెనీ వాళ్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో న్యాయ న్యాయాలను విచారించకుండా పోలీసులు ఆమెపై దౌర్జన్యం చేసి అసభ్య పదజాలంతో మాట్లాడి ఆమెపై తప్పుడు కేసులు బనాయించి జైలుకు కూడా పంపించారని ఆరోపించారు. ఆమెపై దౌర్జన్యం చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కర్ణాటక రాష్ట్ర రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలోని అధికారులకు అందజేశారు.

చిన్నారికి మెరుగైన సేవలు అందించండి

చిన్నారి పరామర్శ దృశ్యం

అమరాపురం,జనవరి 29,ప్రభాతవార్త

అమరాపురం మండలం పి.శివరం గ్రామానికి చెందిన చిన్నారి యశ్వంత్ అనారోగ్యంతో బాధపడుతూ అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈ విషయం తెలుసుకోన్న అమరాపురం జడ్పిటిసి భర్త డిఆర్ నరసింహామూర్తి చిన్నారిని పరామర్శించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి మెరుగైన చికిత్స అందించాలని అసుపత్రి సూపరిండెట్ మరియు డిఎంహెచ్ఓ, డాక్టర్లకు విన్నవించినట్లు ఆయన పేర్కొన్నారు.నిరుపేదరికంతో బాధపడుతున్న ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి విన్నవించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

నిబద్ధతతో పనిచేసి నమ్మకం పెంచుకోండి

-జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

జిల్లా ఎస్‌పికి పుష్పగుచ్ఛాలు అందిస్తున్న సివిలు రాజారమేష్, విక్రమ్‌లు

పుట్టపర్తి, జనవరి 29, ప్రభాతవార్త

పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకం మరింత పెంపొందేలా నిబద్ధతతో పనిచేసి నమ్మకం పెంచుకోవాలని బదిలీపై వచ్చిన సివిలకు జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి సూచించారు. సోమవారం పెనుకొండ, కాళహస్తిల్లో పని చేస్తున్న సివిలు ఎన్నికల బదిలీల్లో భాగంగా శ్రీసత్యసాయి జిల్లాలోని కొత్తచెరువు అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్, దిశ పోలీస్ స్టేషన్‌లకు రాజా రమేష్, విక్రమ్‌లు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్‌పి ఛాంబర్‌లో వారు జిల్లా ఎస్‌పిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వారిని ఎస్‌పి అభినందించిన తగు సూచనలు, సలహాలు అందించారు.

ఫిర్యాదలుపై సకాలంలో స్పందించండి

ఫిర్యాదుదారుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి,జనవరి 29, ప్రభాతవార్త

స్పందన కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందించి నాణ్యమైన పరిష్కారం అందించాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఫిర్యాదుల దినోత్సవం సందర్భంగా జిల్లా నలుమూలల ఉండి విచ్చేసిన ప్రజలకు 41 పిటిషన్‌లను జిల్లా ఎస్‌పి స్వయంగా స్వీకరించారు. ఫిర్యాదు దారుల సమస్యలను సావధానంగా విన్న ఎస్‌పి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి ఎన్.విష్ణు, డిసిఆర్‌బి సిఐ శ్రీహర్ష, లీగల్ సేల్ అడ్వజర్ సాయినాథ్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేను సిద్ధం మీరు సిద్ధమా కార్యక్రమంపై సమావేశం

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి

బ్రహ్మసముద్రం జనవరి 29 ప్రభాతవార్త

నేను సిద్ధం మీరు సిద్ధమా కార్యక్రమం నిర్వహణపై సమీక్షా సమావేశం మండల కన్వీనర్ బసవరాజు అధ్యక్షతన బ్రహ్మసముద్రం సర్పంచ్ పూజ డ్రిప ఫ్యాక్టరీలో నిర్వహించిన సమావేశంకు మండల వ్యాప్తంగావున్న నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్న కార్యక్రమంలో ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కళా ్యణదుర్గం వైసీపి సమన్వయకర్త, ఎంపి తలారి రంగయ్య అదేశాలమేరకు అనంతపురంలో జరిగే నేను సిద్ధం మీరు సిద్ధమా కార్యక్రమంకు మనముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొనే సభకు మండల వ్యాప్తంగా వున్న కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.అనంతరం కోనాపురం గంగాధరప్ప మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో వైసీపి పార్టీగెలుపుకు ప్రతి కార్యకర్త ఎంతగా కస్టపడ్డాడో అంతకుమించి 2024 ఎన్నికల్లో కస్టపడాల్సిన సమయం వచ్చిందని మూడు నెలలు పార్టీగెలుపుకొసం కస్టపడితే కార్యకర్తల కష్టం పార్టీగెలుపుకు పునాదిగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి,పాలబండ్ల చంద్రశేఖర్, చెలిమేపల్లి అంజినేయులు,జిన్నా మల్లికార్జున. సర్పంచ్ శెట్టిగారి మంజునాథ, ఎంపిటీసి భూశప్ప, నరశింహులు, మండల యస్సీసెల్ దేవిపుత్రా, గంగాధర,మంజునాథ,మల్లేష్ పాల్గొన్నారు.

జల్‌జీవన్ మిషన్ కార్యక్రమంపై సమీక్షా సమావేశం

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిడీఓ

బ్రహ్మసముద్రం జనవరి 29 ప్రభాతవార్త

జల్‌జీవన్ మిషన్ కార్యక్రమంపై మండల ఎంపిడీఓ కార్యాలయంలో ఎంపిడీఓ దాసానాయక్ అధ్యక్షతన సర్పంచ్‌లు,ఎంపిటీసీలు,పంఛాయితీ కార్యదర్శులతో జరిగిన సమావేశంలో అర్‌డబ్ల్యూయస్ డీఇ కే చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో వేసవిని దృష్టిలో వుంచుకొని తాగునీటి ఎద్దడి ఎర్పడకుండా జల్‌జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా 9మంది కమిటీ ఏర్పాటు చేసుకొని ప్రత్యేక ఖాతాద్వారా అత్యవసర పనులకు వాడుకొని గ్రామాలలో తాగునీటి అవసరాలను ప్రజలకు తీర్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి వెంకట్‌నాయుడు,అర్‌డబ్ల్యూయస్ జేయి సుబ్బరాయుడు,పిఆర్ జేయి విజయక్రిష్ణ తదితరుల పాల్గొన్నారు.

వేలం పాట వాయిదా

అగళి, జనవరి 29 ప్రభాతవార్త

ఇనగలూరు పంచాయితీ పరిధిలోని చింతచెట్ల ఫలసాయం వేలం పాటను వాయిదా వేస్తున్నట్లు పంచాయితీ కార్యదర్శి అశోక్ తెలిపారు. ప్రభుత్వం వేలం పాటను 40వేలకు నిర్ణయించగా అంతకన్నా తక్కువకు వేలం పాట పాడటం మూలంగా వేలంను వాయిదా వేసినట్లు తెలిపారు. తిరిగి వేలం పాటను 31-1-2024 పంచాయితీ కార్యాలయం వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు.

వడ్డే ఓబన్న విగ్రహం పట్టణంలో ఏర్పాటు చేస్తాం

మాట్లాడుతున్న వడ్డెర సంఘం నేతలు

ధర్మవరం, జనవరి 29 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయిజిల్లా ధర్మవరం పట్టణం మారుతి రాఘవేంద్ర స్వామి కళ్యాణ మండపంలో దేరంగుల అంజి ఆధ్వర్యంలో వడ్డెర కుల బాంధవులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వడ్డెర సంఘం మండల స్థాయి లీడర్లు జిల్లాస్థాయి లీడర్లు రాష్ట్ర స్థాయి లీడర్లు పాల్గొన్నారు. అనంతరం వడ్డే సంఘం ఓసిసిఐ రాష్ట్ర లీగల్ అడ్వైజర్ జయంత్ మాట్లాడుతూ.. ఈ రోజు మాకు కూడా రాజ్యాంగంలో భాగస్వాములు కావాలని మరి మేము కూడా ఎమ్మెల్యేలుగా ఎంపిలుగాను కావాలనుకుంటున్నామని ఏ రాజకీయ పార్టీ అయినా కూడా ఈ రాష్ట్రంలో ఉన్న వడ్డెర్లను గుర్తించాలని రాష్ట్రంలో దాదాపు 30 లక్షల మంది వడ్డెర కులస్తులు ఉన్నారు. మా వడ్డేకులస్తులను గుర్తించి రాజకీయంగా ముందుకు తీసుకెళ్లాలని అన్ని రాజకీయ పార్టీలకు మనవి చేస్తున్నామన్నారు. మమ్మల్ని రాజకీయంగా గుర్తిస్తుందో ఆ రాజకీయ పార్టీలకే మేం మ ద్దతు ఇస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ గోగుల జయంత్, చియ్యేడు కిష్టప్ప, శివంపల్లి గోపుల పుల్లయ్య, జంగాలపల్లి పెద్దన్న, కుంచపు మురళీ, తోపుదుర్తి వెంకటరాముడు, మంజుల రాజేష్, గొడ్డు వెలగల సుబ్రహ్మణ్యం, ఆలకుంట వెంకటరాముడు, పల్లపు రవీంద్ర, ఏఎస్ఐ రంగప్ప, ఆలకుంట నాగేష , ఆలకుంట పోతులయ్య, వల్లెపు అనిల్‌కుమార్, పల్లెపు రమేష్, దేరంగుల నారాయణస్వామి, దేరంగుల రాజేష్, బండ్లపల్లి రాజు, మంజుల, నరేంద్ర తదతర వడ్డెర కుల బాంధవులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఎంపిడిఓకు ఘన సన్మానం

ఎంపిడిఓను సన్మానిస్తున్న ఎంపిపి

తాడిమర్రి, జనవరి 29 ప్రభాతవార్త

తాడిమర్రి మండల పరిషత్‌కార్యాలయంలో గత మూడు సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తూ బదిలీపై వె ళ్తున్న ఎంపిడిఓ విజయలక్ష్మిని ఎంపిపి పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి సోమవారం ఘనంగా సన్మానించారు. మండలపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాలుగా మండల అభివృద్ధికి విశేష కృషిని జరిపారన్నారు. గ్రామాల్లో క్షేత్రస్థాయికి వెళ్లి ఉపాధిహామీ కూలీల స్థితి గతులను వారు చేస్తున్న కష్టాన్ని స్వయంగా పరిశీలించి వారీ సమస్యలకు పరి ష్కారం చూపిన ఘనత ఎంపిడిఓకు దక్కుతుందన్నారు. అలాగే కార్యాలయ సిబ్బందిని సమన్వయ పర్చుకుని కార్యాలయంలో అధికారులు సకాలంలో కార్యాలయంకు వచ్చే విధంగా పర్యవేక్షిస్తూ అధికారుల మన్ననలను పొందారన్నారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఉపాధిహామీ సిబ్బంది పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

ధర్మవరం టౌన్, జనవరి 29 ప్రభాతవార్త

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన క్రిష్ణ

కుటుంబ సమస్యలతో పాటు ఓ కౌన్సిలర్ వేధింపులకు తట్టు కోలేక జీవితంపై విరక్తిచెంది ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు మున్సిపల్ ఉద్యోగి క్రిష్ణ తన సెల్ఫీ వీడియోలో వాపోయారు. ఈ సంఘటన సోమవారం పట్టణంలో చోటుచేసుకుంది. వచ్చే జీతంతో ఇబ్బందికరంగా నెట్టుకుంటూ వస్తున్న తనకు ఇద్దరు భార్యల కలహాల మద్య తట్టుకోలేని పరిస్థి తుల్లో కౌన్సిలర్ జెసిబి రమణ వేధింపులు కూడా తోడుకావడంతో జీవితంపై విరక్తి చెందానని ఆయన తన వీడియోలో వాపోయారు. దీంతో పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు వీడియోలో వివరించారు. జరిగిన సంఘటనను గమనించిన కుటుంబ సభ్యులు క్రిష్ణను ఆసుపత్రికి తరలిం చారు. అక్కడ ప్రథమ చికిత్స చేసిన అనంతరం అనంతపురం ఆసుపత్రికి తరలించారు.

కమిటీ ఎన్నిక చెల్లదు

- అవసరమైతే న్యాయ పోరాటం

విలేకరులతో మాట్లాడుతున్న మంగేష్

హిందూపురం, జనవరి 29 ప్రభాతవార్త

స్థానిక సాధుచెట్టి సంఘం నూతన కమిటీ ఎన్నిక ఏకపక్షంగా నిర్వహించుకున్నారని, ఇది చెల్లదని సంబంధిత కులస్తులు పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. మంగేష్, నాగరాజు, సుధాకర్, శ్రీధర్, తదితరులు మాట్లాడుతూ 35 ఏళ్ల పాటు కమిటీ అధ్యక్షునిగా వున్న వెంకటస్వామి కొత్త వారికి అవకాశం ఇవ్వకుండా మళ్లీ తానే కొనసాగాలనుకోవడం సరైంది కాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. సంఘంకు సంబంధించి జమా ఖర్చుల రికార్డులు లేవన్నారు. కొత్త కమిటీకి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అవరసమైతే న్యాయ పోరాటానికి సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో టిపి నాగరాజు, సిటీ కేబుల్ వెంకటేష్, శంకరప్ప, మునిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని సన్మానించిన వైసీపీ నాయకులు

కుందుర్పి, జనవరి 29 ప్రభాతవార్త

ఎస్సైని సన్మానిస్తున్న వైసీపీ నాయకులు

ఉత్తమ అవార్డు పొందిన ఎస్సై వెంకటస్వామిని స్థానిక వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ నెల 26న గణ తంత్ర దినోత్సవం సందర్భంగా అనంతపురం పట్టణంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు పొందిన నూతన ఎస్ఐ టిపి వెంకటస్వామికి స్థానిక వైసీపీ నాయకులు మండల ప్రజా ప్రతినిధులు దుశ్శా లువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్ కార్యాలయంలో ఎస్ఐకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోవైసీపీ నాయకులు, బాబు, నరసింహులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే తిప్పేస్వామి అసత్య ప్రచారాలు మానుకో

- పోలీసులు లేకుండా గ్రామాల్లో ప్రర్యటించి చూడు..?

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

మడకశిర టౌన్, జనవరి 29 ప్రభాతవార్త

పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సమీపంలో రెండు రోజుల క్రితం సమన్వయకర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో వైసీపీ కార్యకర్తలతో సభను నిర్వహించి సభను జయప్రదం చేయడంతో ఆ సభకు వచ్చినటువంటి కార్యకర్తలు నాయకులను చూసి ఎమ్మెల్యే తిప్పేస్వామి ఓర్వలేక మడకశిర వైసీపీ పార్టీ అబ్జర్వర్‌పోకల అశోక్‌బాబుపై ప్రెస్ నోట్ తయారు చేసి సోషల్ మ ఈడియాలో తన అనుచరులతో గ్రూపులలో పెట్టంచడను నాయకులు, కార్యకర్తలు తప్పు పట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హెచ్.నర్సగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటి.ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శిలు రవి శేషారెడ్డి, జిబి.శివకుమార్, న్యాయవాది గోవర్ధన్‌రెడ్డిలు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే తిప్పేస్వామిని పత్రిక ముఖంగా చరవాణి ద్వారా పోకుల అశోక్‌బాబు సభకు పిలిచిన నేను విజయవాడలో ఉన్నాను నేనురాలేనని సమాధానం చెప్తారని ఇప్పుడు ఎమ్మెల్యే తిప్పేస్వామి ఎండదకు అసభ్య ప్రచాచాలు చేస్తున్నాడని ఆయపై మండి పడ్డారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి సమావేశానికి హాజరైతే నియోజకవర్గంలో ఉన్నటువంటి కొంత మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు అతనికి డబ్బులు ఇచ్చారని ఆ డబ్బును మాకు వాపస్ ఇవ్వండి అని అందరూ కలిసి అడుతుతారని ఆ సమవేశానికి రాలేక ముఖం చాటేశారని వారు తెలిపారు. అధిష్టానానికి మేం ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాం. ఎమ్మెల్యే తిప్పేస్వామి వైసీపీకి క్రమశిక్షణ తప్పి ప్రవర్తిస్తున్నారని ఎమ్మెల్యే తిప్పేస్వామి, టిటిడి బోర్డు మెంబర్లు పదవిని కూడా తొలగించాలని, ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో ప్రతి జాబుకు లక్ష రూపాయలు అక్రమంగా వసూలు చేసి ప్రతిపక్ష పార్టీ నాయకులకు జాబులు ఇచ్చారని, వైసీపీలో పనిచేసిన వారికి ఏ ఒక్క జాబు కూడా ఇవ్వలేదని వారు మండి పడ్డారు. 2024లో జరిగే ఎన్నికలలో సమన్వయకర్త ఈరలక్కపను అధికార మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మొదటి గిఫ్ట్ స్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిబండ జడ్పిటిసి భూతరాజు రొళ్ల ఎంపిపి విజయరంగే గౌడ్ పట్టణ అధ్యక్షులు పుట్ట కామప్ప, అగళి మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాసులు కౌన్సిలర్ లక్ష్మయ్య ఒక్కలిగ డైరెక్టర్ నాగరాజు గౌడ్, బిసి నాయకుడు సత్యనారాయణ, కౌన్సిలర్లు అభ్యర్థులు బ్రెకరి నాగరాజు, రమేష్, ఫణియాదవ్, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హామీలను తుంగలో తొక్కనందుకు ఆదరించాలా..?

- తేదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత

మాట్లాడుతున్న సవిత

పెనుకొండ, జనవరి 29 ప్రభాతవార్త

ఇచ్చిన హామీలను తుంగలో తొక్కినందుకు ప్రజలు ఆదరించాలా..? జగన్ మోహన్‌రెడ్డి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నిర్వహక కార్యదర్శి సవిత ప్రశ్నిం చారు. సోమవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు జగన్ ఇచ్చిన హామీలు గుర్తుచేసుకోవాలన్నారు. వైసీపీ పాలనలో ప్రజల జీవితాల్లో మార్పు రాలేదని విమర్శించారు. వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలందరూ బాధితులే అని అబద్దాలతో మళ్లీ అధికారంలోకి రావాలని జగన్‌రెడ్డి చూస్తున్నారని పేర్కొన్నారు. 5 ఏళ్ల పాలనలో ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాలకు జగన్‌మోహన్‌రెడ్డి ఏం చేశారని ఆదరించాలి. ఎస్సీ, బిసి, మైనార్టీ కార్పోరేషన్లను నిర్వీర్యం చేశారు. క్రిస్టియన్ మైనార్టీ కార్పోరేషన్ రద్దు చేశారు. ఏటా డిఎస్సీ ఇస్తానన్న జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఏమైంది..? 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఏమైంది..? పదేపదే అబద్దాలు చెప్పడం, పేదల పక్షమని చెప్పడం జగన్‌కు అలవాటుగా మారిందని నీ నియంత పాలన తట్టుకోలేక జనం నిన్ను ఘోరంగా ఓడించడానికి సిద్ధంగా ఉన్నారు. నీ ఓటమి అంగీకరించేందుకు నువ్వు సిద్ధంగా ఉండాలని సవిత అన్నారు. ఈ కార్యక్రమంలో మాధవ నాయుడు, మాజీ ఎంపిటిసి, గోవిందరెడ్డి, గుంటూరు మాజీ సర్పంచు సూర్యనారాయణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఆంజినేయులు, మాజీ ఎంపిపి నరసింహులు, గుట్టూరు శ్రీనివాసులు, కిష్టప్ప, ఎగువగడ్డ కృష్ణమూర్తి, కొండారెడ్డి, చిన్నపోతన్న, రంగనాథ్ గౌడ్, వీరచిన్న, నాగభూషణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పసుపుమయమైన గుడిబండ

- జయహో బిసిలో గర్జించిన తెలుగు తమ్ముళ్లు

- హాజరైన పార్థసారథి, గుండుమల, అంబిక

సమావేశంలో మాట్లాడుతున్న గుండుమల తిప్పేస్వామి

గుడిబండ, జనవరి 29 ప్రభాతవార్త

గుడిబండ మండలకేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జయహో బిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫళారం క్రాస్ నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా తెలుగు తమ్ముళ్లు తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారథి, తేదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి, అంబిక లక్ష్మినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిసిలకు రాజ్యాధికారం కల్పించింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని, వైకాపా ప్రభుత్వంలో బిసి కార్పోరేషన్ పేరుకు మాత్రమేనని అందులో నుంచి నయాపైసా పేదల కసం ఖర్చు చేయలేదని అన్నారు. అలాగే వ్యవసాయ బోర్లకు విద్యుత్తు మీటర్లు బిగించి రైతులు పాలిట ఉరితాళ్లుగా మారుస్తున్నారని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, రాష్ట్ర వక్కలిగ క న్వీనర్ శ్రీనివాస్, జనసేన నాయకులు ఆనంద్ క్రిష్ణ, తేదేపా రైతు అధికార ప్రతినిధి కెపన్ పల్లి సురేష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మ

03ATP29_03ATP29.qxd 30-01-2024 AM 12:00 Page 1

బోగానిపల్లి వాసుల దాహార్తిని తీరుస్తా - జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి

ఓబుళదేవరచెరువు, జనవరి 29, ప్రభాతవార్త : ఓడీచెరువు మండలంలోని బోగానిపల్లిలో తాగునీటి కోసం ప్రజలు పడుతున్న కష్టాలు వర్ణణాతీతం అని గ్రామంలో కొత్త బోరు బావి తవ్వించి వారి దాహార్తిని తీరుస్తానని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. వెంకటాపురం సర్పంచ్ శంకర్‌రెడ్డి, ఎంపీటిసి శ్రీనివాసులు స్థానిక టిడిపి నాయకులు నారపరెడ్డి, రఘునాథరెడ్డి తదితరులు బోగానిపల్లిలో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సుదూర ప్రాంతాల్లోని వ్యవసాయ బోర్లు వద్దకు వెళ్లి నీటిని తీసువస్తున్నారన్నారని సామకోటికి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన సామకోటి ఆ గ్రామస్తులతో సమావేశమై తన సొంత నిధులతో బోరుబావి తవ్విస్తానని మాట ఇచ్చారు. అనంతరం సామకోటి మాట్లాడు తూ నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా ప్రజులు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వైసిపి పాలనలో సర్పంచ్‌ల నిధులను నొక్కివేయడంతో గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించేందుకు సర్పంచ్‌లు అప్పుల పాలయ్యారన్నారు. వెంకటాపురం సర్పంచ్ తెదేపా మద్దతుదారుడు కావడంతో నిధుల్లో మరీ వివక్ష చూపుతున్నారన్నారు. వివక్షలో బాగంగా నీటి సమస్యను పరిష్కరించడంలో అధికారులు, పాలకులు బోగానిపల్లి వాసులపై సీతకన్నువేసి కాలయాపన చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో గ్రామస్తులు తాగునీటి కోసం పడుతున్న కష్టాలకు చలించి పోయి తన సొంత నిధులతో బోరుబావి తవ్వించి కొత్త మోటారు అమర్చి నీటి సమస్యను పరిష్కారి స్తానన్నారు. పుట్టపర్తి సత్యసాయి బాబా చూపిన మార్గంలో తన వంతు సేవా కార్యక్రమాల్ని కొనసాగిస్తానని ఎవరైనా ఇబ్బందోల్లో ఉంటే తనకు సమాచారం ఇవ్వాలని సామకోటి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న సామకోటి

గంగిరెడ్డికి నివాళులు అర్పించిన సామకోటి : నారప్పగారిపల్లికి చెందిన వార్డు సభ్యుడు గంగిరెడ్డి సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సామకోటి ఆదినారాయణ నారప్పగారిపల్లికి చేరుకుని గంగిరెడ్డి భౌతికకాయంపై పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తన వంతు సహాయంగా రూ 5 వేలు ఆర్థిక సాయం అందించారు.

వైఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మధుసూదన్‌రెడ్డి

అమడగూరు, జనవరి 29 ప్రభాతవార్త

మండలంలోని ఏ.కొత్తపల్లి బొబ్బిలికోట యువనేత దాదిరెడ్డి మధు సూదన్‌రెడ్డి సోమవారం ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భ ంగా వైఎస్ షర్మిల ఆయనకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనం తరం ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయా లని సూచించారు. అనంతరం మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా రావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాల న్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. తనను పార్టీలో చేరమని ప్రోత్సహించిన సిడబ్ల్యుసి సభ్యుడు, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నాగరాజరెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న మధుసూదన్‌రెడ్డి

కానిస్టేబుల్ విజయభాస్కర్‌కు ఘనసన్మానం

అమడగూరు, జనవరి 29 ప్రభాతవార్త

అమడగూరు పోలీసుస్టేషన్‌లో కంప్యూటర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న విజయభాస్కర్‌ను సోమవారం ఘనంగా సన్మానించారు. గణతంత్ర దినోత్సవం రోజు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న నేపథ్యంలో ఆయనకు సన్మాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా స్థానిక సచివాలయం కన్వీనర్ దొడ్డప్ప, పారిశుద్ధ్య కార్మికులు పోలీసుస్టేషన్‌లో ఆయనకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి రాబోవు రోజుల్లో మరిన్ని అవార్డులను అందుకో వాలని వారు అభినందనలు తెలిపారు. ఈ కార్య క్ర మంలో ఎస్ఐ బలరాం, పోలీసు సిబ్బంది నవీన్, పారిశుద్ధ్య కార్మికులు లక్ష్మినారాయణ, అంజి, నారాయణ, శివ, అంజనమ్మ, గంగాద్రి, రాము, తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌ను సన్మానిస్తున్న దృశ్యం

హౌసింగ్ నిర్మాణ బిల్లులు చెల్లించాలి - ఆర్‌సిపి డివిజన్ కార్యదర్శి మున్నా

ఓబుళదేవరచెరువు, జనవరి 29, ప్రభాతవార్త : మండల వ్యాప్తంగా హౌసింగ్ నిర్మాణాలు పూర్తి అయినా వాటికి సంబంధి ంచిన బిల్లులు మంజూరులో హౌసింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా రని త్వరితగ తిన బిల్లులు మంజూరు చేయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ డివిజన్ కార్యదర్శి మున్నా తహశీ ల్దార్ రామనాథరెడ్డికి వినతిపత్రం అందించారు. సోమవారం తహశీల్దార్ కార్యా లయం వద్ద హౌసింగ్ లబ్ధిదారులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న ఆర్‌సిపి నాయకులు

ఓటర్ జాబితా సవరణల్లో బిఎల్వోలు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి - ఆర్డీఓ భాగ్యరేఖ

ఓబుళదేవరచెరువు, జనవరి 29, ప్రభాతవార్త : 2024 సార్వత్రిక ఎన్ని కల నేపథ్యంలో ఓటర్ జాబితాలో సవరణల్లో రాజకీయ వత్తిళ్లకు గురికాకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ బిఎల్వో లను ఆదేశించారు. స్థానిక ఎంపిడీఓ సమావేశ భవనంలో సోమవారం ఓడీచెరువు, నల్లమాడ తహశీల్దార్ కార్యాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లడుతూ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యేంత వరకూ ఓటర్ జాబితాలో తప్పుఒప్పులను సవరించేందుకు, కొత్త ఓటరు నమోదుకు అవకాశం ఉందన్నారు. ఖచ్చితమైన సమాచారం ఆధారం గానే సవరణలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామనా థరెడ్డి, రీసర్వే డిటి జాకీర్ హుసేన్, ఆర్ఐ నాగేంద్ర, విఆర్ఓలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్డీఓ

ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు కదిరి విద్యార్థులు ఎంపిక

కదిరి, జనవరి 29 ప్రభాతవార్త

గుంటూరు జిల్లా నర్సరావు పేటలో ఎంపికైన అండర్ 17 స్కూలుగేమ్స్ ఫెడరేషన్ బాలికల క్రికెట్ పోటీల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన కదిరి విద్యార్థినీలు వింధ్య, జాగృతి, తేజశ్వినీలు ఎంపికైనట్లు కోచ్ నజీర్‌లు తెలిపారు. విద్యార్థినీలు ఈ పోటీలలో విశేషంగారాణించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని, సీనియర్ క్రీడాకారులు పాఠశాల యాజమాన్యం కదిరి క్రికెట్ సంఘం అధ్యక్షులు కందికుంట వెంకట ప్రసాద్ వైస్ ప్రెసిడెంట్ పవన్‌కుమార్‌రెడ్డిలు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు గ్రహీతను సన్మానించిన బిజెపి నేతలు

అనంతపురం సిటీ, జనవరి 29 ప్రభాతవార్త

దేశంలో అత్యుత్తమమైన భారత ప్రధానమంత్రి రాష్ట్రీయ బాలపుర స్కార్ అవార్డును స్వీకరించిన సూర్యప్రసాద్‌ను బిజెపి నేతలు సోమవారం ఘనంగా సత్కరిం చారు. నగరానికి చెందిన 5వ తరగతి చదువుతున్న రాగే సూర్యప్రసాద్, ఎముకలు కొరికే చలిలో మంచుకురిసే హిమాద్రిపైకి ఎక్కి అతి చిన్న వయస్సులోనే అత్యంత ఎత్తైన శిఖరంపైకి ఎక్కి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఈ నెల 22న రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతులు మీదుగా అవార్డును స్వీకరించారు. బిజెపి నేతలు సోమవా రం వారి నివాసానికి వెళ్లి చిన్నారిని అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, జిల్లాప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, బిజెపి నేతలు అశోక్, కొనకొండ్ల రాజేష్, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని సత్కరిస్తున్న బిజెపి నేతలు

ప్రభుత్వ బాలికల కళాశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ ప్రారంభం

కదిరి, జనవరి 29 ప్రభాతవార్త

కదిరి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నూతన అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను మం డల విద్యాధికారి చెన్నకృష్ణ, ప్రిన్సి పాల్ ఎంఎస్.ప్రశాంత్ చేతు లు మీదుగా ప్రారంభించారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ. ఇంజినీర్లుచేసే పెద్ద పెద్ద స్మార్ట్ ప్రాజెక్టులను విద్యార్థులు చిన్న నమూనాలను చేసి ప్రదర్శించారన్నారు. ఎంతో ఆకర్షణీయంగా ఉన్నఈ ప్రాజెక్టులను త్వరలోనే కళ్ళశాలలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న మండల విద్యాధికారి

రోడ్డు భద్రతలో కదిరి ఆర్టిసి ఉద్యోగుల పాత్ర అభినందనీయం

కదిరి, జనవరి 29 ప్రభాతవార్త

ప్రమాదాలు నివారించడంలో కదిరి ఆర్టిసి ఉద్యోగుల పాత్ర అభినంద నీయమని మోటారు వాహనాల తనిఖీ అధికారి వరప్రసాద్ పేపర్కొన్నారు. రోడ్డు భద్రత మాసోత్స వాలలో భాగంగా సోమవారం స్థానిక ఆర్టిసి డిపో గ్యారేజీలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవాణా శాఖ అధికా రి మాట్లాడుతూ.. కదిరి డిపో ఉద్యోగులు అప్రమత్తతో విధులు నిర్వర్తించి ప్రమాద రహిత డిపోగా కదిరి ఆర్టిసి డిపోకు పేరు తెచ్చారన్నారు. డ్రైవర్ అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తే ప్రమాదాలు నివారించ వచ్చన్నారు. అనం తరం ఉత్తమ డ్రైవర్లుగా సేవలు అందించి 32 సంవత్సరాలుగా ఎలాంటి ప్రమాదాలు చేయని డ్రైవర్ రామచంద్రకు శాలువాకప్పి పూల బొకేతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కదిరి ప్రాంతీయ వైద్యశాల అధికారి హుస్సేన్, డిఎం మైనుద్దీన్, అసిసెట ంట్ మేనేజర్లు హరిమోహన్, హరిత, రామకృష్ణ, అసోషియేషన్ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రవాణా శాఖ అధికారి వరప్రసాద్

జిల్లా అధికారులను కలిసిన టీచర్స్ ఫెడరేషన్ నేతలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 29 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లాప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎ.రామానాయక్ ఏపి జిఎల్ఐ డైరెక్టర్ భాస్కర్ తేజోవత్‌ని కలిశారు. అనంతపురంజిల్లా ఉపాధ్యాయులు, ఉద్యోగులు సరెండర్ చేసిన బాండ్ల విలువ దాదాపు 36కోట్లు ఆయా ఉపాధ్యాయుల ఖాతాలలో జమాకావలసి ఉందని, ఫిబ్రవరి నెలలో నూతన ఏపిజిఎల్ఐయాప్‌ప్రారంభమవుతుందని, ఆఫీస్‌లో స్టాప్ తక్కువగా ఉండటం వల్ల నిర్దేశించిన పనులను సకాలంలో చేయలేకపోతున్నామని రాష్ట్ర నాయకులు ద్వారా రాష్ట్ర డైరెక్టర్‌కి వినతులు సమర్పించవలసిందిగా కోరారు. యాప్ ప్రారంభమైన తర్వాత గడువు ముగిసిన బాండ్లను ఆన్లఐన్ ద్వారా సమర్పించడానికి అవకాశం ఉంటుందని, నూతనంగా ప్రీమియం పెంచిన వారి బాండ్లు కూడా, నూతన యాప్ అమలులోకి వచ్చిన తర్వాత డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం ఉంటుందని డైరెక్టరేట్ తెలియజేశారు.

రైతులకు పంటనష్టపరిహారం చెల్లించాలని సిపిఎం డిమాండ్

బుక్కరాయసముద్రం జనవరి 29 ప్రభాతవార్త

గత ఖరీఫ్ రబీ సీజన్‌ల్లో పంట నస్టపోయిన రైతులకు పంటనష్టపరిహారం వెంటనే చెల్లించాలని,ఉపాధి పనుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని అదనంగా 200 రోజులు పనులు కల్పించాలని కోరుతూ సోమవారం నిరసనగా డిమాండ్లతో కూడిన మెమొరాండం సంబందిత రెవెన్యూ కార్యాలయం అదికారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కుళ్లాయప్ప, మండల నాయకులు నాగేంద్ర,సంజీవరెడ్డి, నారాయణ,పుల్లయ్య,తదితిరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ 2023 ఖరీఫ్,రబీ సీజన్లలో వర్షాభావం వల్ల అన్నిరకాల పంటలు నష్టపోయిన వేరుశనగ,జొన్న,మొక్కజొన్న,పత్తి,కంది,ఆముదం పంటలు నష్టపోయిన హెచ్చ్ఎల్సి హంద్రీనీవా కింద సాగుఅయిన పంటలకు పంట పూర్తియ్యేవరకు నీరు అందకపోవడంతో వరి,మిరప, పంటలు నష్టపోయిన ప్రతిరైతుకు పంటల పెట్టుబడి స్కేల్‌ఆఫ్ పైనాన్స్ ఆధారంగా నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వన్ని కోరారు.

రెవెన్యూఅధికారులకు వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌ల పై అవగాహన సదస్సు

బుక్కరాయసముద్రం జనవరి 29 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని 12వ సెక్టార్ పోలింగ్ బూత్ గ్రామాల్లో ఓటర్‌లకు ఎలక్రినిక్ ఓటింగ్ మిషన్‌లపై మండలంలోని 102 నీలాంపల్లి,103 చెదుళ్ళ,104 జంతులూరు,105,106 రెడ్డిపల్లి ,107,108 రోటరీపురం, 109,110, 111 కొర్రపాడు,112 నీలారెడ్డిపల్లి గ్రామాల్లో ఓటర్లకు అవగాహన కార్యక్రమం కల్పించడమైనది,కంట్రోల్ యూనిట్ బ్యాలెట్ యూనిట్ వివిపాట్‌లపై ఆయాగ్రామాల్లో బూతులను పరిశీలించి ఓటర్లకు అవగాహన కల్పించడమైనది.ఈ కార్యక్రమంలో సెక్టార్ అదికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి,గ్రామ రెవెన్యూఅధికారులు వెంకటనారా యణ,శ్రీనివాస్‌రెడ్డి,శంకరయ్య, సచివాలయం పోలీసు సహాయకులు శైలజ,స్వప్నబియల్‌ఒలు రాజారెడ్డి, నరేష్,ఓబిలేసు తదితిరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ పై అవగాహన కల్పిస్తున్న అదికారులు

కెరగోడు ధ్వజారోహణ ఘటనపై కేఆర్‌పీపీ కార్యకర్తల నిరసన ప్రదర్శన

బళ్లారి, జనవరి29, ప్రభాతవార్త; మండ్య జిల్లా కెరగోడు గ్రామంలో హనుమధ్వజం ఆవిష్కరణకు సంబంధించి ప్రభుత్వం పోలీసుశాఖను, అధికారులను ఉపయోగించుకొని గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యకు పాల్పడడం ఖండనీయమని, దీనిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బళ్లారిలో సోమవారంనాడు కేఆర్‌పీపీ కార్యకర్తలు జిల్లాదికారి కార్యాలయంలో ప్రతిఘటన చేపట్టారు. కరవు నేపథ్యంలో రైతుల సమస్యలతో పాటు తాగునీరు, రోడ్ల సమస్యలను పరిష్కరించకుండా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గ్రామాల్లో అశాంతి సృష్టిస్తున్నారని, కులాలు, జాతుల మధ్య ఆయావర్గాల ప్రజల్లో వివాదాలు సృష్టిస్తున్నారని, ప్రతిఘటనకు నేతృత్వం వహించిన పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోనాళ్ రాజశేఖర్‌గౌడ ఆరోపించారు. పార్టీ నాయకులు సునీల్‌రెడ్డి, కొళగల్ అంజిని, ధరప్పనాయక్, హంపీ రమణ, మహిళా కార్యకర్తలు, పార్టీ పదాధికారులు పాల్గొన్నారు.

జిల్లా రైతాంగాన్ని శాశ్వత కరువు కోరల నుండి కాపాడాలి - సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

తాడిపత్రిఅర్బన్, జనవరి 29 ప్రభాతవార్త

జిల్లా రైతాంగాన్ని శాశ్వత కరువు కోరల నుండి కాపాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎద్దులబండ్లతో సోమవార ం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ తాడిపత్రి నియోజకవర్గం కార్యదర్శి రంగయ్య ఆధ్వర్ యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కరువు రైతులను తక్షణమే ఆదుకుని శాశ్వత కరువు సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ఖరీఫ్, రబీ పంటలు కూడా పూర్తిగా వర్షాభావ పరిస్థితుల వల్ల పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి అందక అప్పులపాలై దిక్కుతోచక గ్రామీణ ప్రాంతాల నుండి చిన్న, సన్నకారు రైతులు నగర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారన్నారు. తక్షణం ప్రభుత్వం వలసలు ఆపాలన్నారు. గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించాలన్నారు. తక్షణమే పంట నష్టపరిహారం, పంటల బీమా అందచేయాలన్నారు. జిల్లాకు కేంద్ర కరువు బృందం వచ్చి చుట్టపుచూపుగా చూసి వెళ్లడం చాలా అన్యాయమన్నారు. వేల కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి రైతులు నష్టపోతే పదుల కోట్లలో కరువు నష్ట నివేదికలో తయారు చేయడం చాలా అన్యాయమన్నారు. ఇప్పటికైనా వ్యవసాయశాఖ అధికారులకు కేంద్ర కరువు బృందం అధికారుల యంత్రాంగానికి సూచన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులు ఎంత తీసుకున్నారో అంత మొత్తాన్ని పంట నష్టపరిహారం జమ చేయాలని, రైతులు తీసుకున్న రుణాలు అంటిని తక్షణమే రద్దు చేయాలని, దుక్కిదున్ని సాగు చేసిన రైతులకు నష్ట పరిహారం అందించాలన్నారు. ఆ హార పంటలకు ఎకరాకు 30 వేల రూపాయల నష్టపరిహారం, వాణిజ్యపం టలకు ఎకరాకు 60 వేల రూపాయలు, ఉద్యాన పంటలకు ఎకరాకు లక్ష రూపాయల నష్టపరిహారం అందచేయాలన్నారు. పంట రుణాలను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వం మద్యం పాలసీపై వున్న ద్యాస రైతులపై లేదన్నారు. ఉరవకొండ ప్రాంతం లో 898.60 కోట్ల రూపాయలతో 55 వేల ఎకరాల్లో మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా రైతులకు అందించాలన్నారు. హంద్రీనీవా నీటి సామర్థ్యం 5,500 వేల క్యూసెక్కుల నుండి 10 వేల క్యూ సెక్కులకు పెంచుతామన్న హామీ నిలబెట్టు కోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు వసంత్ బాబు, నాగప్ప, వ్యవసాయ కార్మిక సంఘం నియోజక వర్గం కార్యదర్శి రామాంజినేయులు, నాగ రంగయ్య, పురుషోత్తము, నారాయణరెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు జాఫర్

వైసిపితోనే రాష్ట్రాభివృద్ధి - యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిరూరల్, జనవరి 29 ప్రభాతవార్త యువనాయకులు కేతిరెడ్డి సాయి ప్రతాప్‌రెడ్డి పే ర్కొన్నారు. మండలంలోని చుక్క లూరు గ్రామంలో సోమవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నా రు. ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా రాష్ట్ర ంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అర్హుల్లైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు తప్పకుండా అందేవిధంగా చూస్తామన్నారు. ప్రతి ఒక్కరు సంక్షేమ పథకా లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫించన్లు సక్రమంగా అందుతు న్నాయా అంటూ వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో మరోమారు వైసిపిని ఆదరించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్ర మంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పథకాల గురించి వివరిస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

క్రికెట్ పోటీల్లో సుంకులమ్మపాలెం సచివాలయం జట్టు గెలుపు

తాడిపత్రిఅర్బన్, జనవరి 29 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన క్రికెట్ పోటీల్లో తాడిపత్రి నియోజవర్గానికి సంబంధించి సుంకులమ్మపాలెం 13వవార్డు సచివాలయం జట్టు గెలుపొందింది. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథులుగా తాడిపత్రి మండల జెడ్‌పిటిసి కరువ రమణమ్మ, సుంకలమ్మపాలెం వార్డు కౌన్సిలర్ రంగనాథ్‌రెడ్డి (అనంతపురం జిల్లా వికలాంగుల అధ్యక్షులు), తాడిపత్రి మున్సిపల్ కమీషనర్ రవి, ఎంపిడిఓ రంగారావు, ఎంఇఒ నాగరాజు, సుంకులమ్మపాలెం వార్డు సెక్రటరీ ఫకృద్దీన్, తదితరులు పాల్గొని వీక్షించారు.

గెలుపొందిన జట్టుతో అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రత్యేక పుష్కాలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిఅర్బన్, జనవరి 29 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నాన ది తీరాన వెలసిన పురా తన శ్రీబుగ్గరామలిం గేశ్వరస్వామి ఆల యంలో సోమవారం స్వామి వారు ప్రత్యేక పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారికి అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు పంచామృతాభిషే కాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరించారు. శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని మహేష్‌శర్మ, రవిశర్మ, తేజస్వామి, గంగాధర్‌శర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

శ్రీబుగ్గరామలింగేశ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అలంకరించిన దృశ్యం

బదిలీపై వెళుతున్న ఎంపిడిఒకు సన్మానం

పుట్లూరు, జనవరి 29 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో సోమ వారం మండల సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్లు ఎంపిడిఒ యోగానందరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఎంపిడిఒ యోగానందరెడ్డి సాధారణ బదిలీల్లో భాగంగా వైఎస్ఆర్ కడప జిల్లాకు బదిలీ కావడంతో ఆయనకు శాలువా కప్పి జ్ఞాపిక అందచేశారు. ఎంపిడిఒ యోగానందరెడ్డి మండలంలో విశిష్ట సేవలు అందించారని, కులగణన సర్వేలో ఎంపిడిఒ సచివాలయం సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఎప్పకటిప్పుడు పర్యవేక్షించడంతో జిల్లాలోనే పుట్లూరు మండలం మొదటి స్థానంలో నిలిచిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్లు నారాయణస్వామి, గోవర్ధన్‌రెడ్డి, రామయ్య, నాగలక్ష్మి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఒ యోగానందరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం

పుట్లూరు, జనవరి 29 ప్రభాతవార్త

మండలంలోని శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 16 సోమవారాలుగా దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నారు. ఆల యం అభివృద్ధి చేయడానికి గాను ప్రతి సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు ఎంవి సుబ్బయ్య, ఎం.గంగాధర్, రామాంజినే

04ATP29_04ATP29.qxd 29-01-2024 PM 11:31 Page 1

అనంతపురం ఇన్‌చార్జ్ డీఈవో నాగరాజు పై చర్యలు తీసుకోవాలి

ఆధారాలతో సహా ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడంలేదు - డీఈవో ఆఫీసు ఎదుట ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆందోళన ప్రైవేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతున్న ఇన్‌చార్జ్ డీఈవోపై పోలీసులకు ఫిర్యాదు

డీఈవో ఆఫీసు ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాలు

ఇన్‌చార్జ్ డీఈవోపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

అనంతపురం న్యూటౌన్, జనవరి 29 ప్రభాతవార్త

నగర శివారు బళ్ళారి రోడ్డులో ఉన్న సంసిద్ ఇంటర్నేషనల్ (ప్రైవేట్) స్కూల్‌పై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ఇన్ చార్జ్ డీఈవో వి.నాగరాజుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం డీఈవో ఆఫీసు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, ఏఐఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య, కార్యదర్శి కుళ్ళాయిస్వామి మాట్లాడుతూ...సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్లో దాదాపు కొన్ని నెలల నుంచి అక్కడ పనిచేస్తున్న వార్డెన్ రవి శంకర్ సాయంత్రం అయితేనే మందు బాటిల్ తెచ్చుకొని తాగుటూ విద్యార్థులను ఇష్టాను సారంగా కొట్టడం జరిగిందన్నారు. లక్షల రూపంలో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులు కొట్టించుకోవడానికి ఈ విద్యాసం స్థలకు చేరాచమాఅని తల్లిదండ్రులు బాధపడుతున్నారన్నారు. ఇంటర్నేషనల్ స్కూల్‌లో జాయిన్ చేయిస్తే మా విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని తల్లి దండ్రులు లక్షల రుపాయిలు ఫీజులు కట్టి స్కూల్‌లో జాయిన్ చేయిస్తే తమ పిల్లలను ఇష్టానుసారంగా గత కొన్ని నెలల నుంచి కొడుతున్న అక్కడ ఉన్న టువంటి మేనేజ్‌మెంట్ ఏ మాత్రం పట్టించు కోలేదని మండి పడ్డారు. ఒకే క్యాంపస్‌లోనే అమ్మాయిలను, అబ్బాయిలను హాస్టల్ వసతి పర్మిషన్ ఎవరి చ్చారని ప్రశ్నించారు. మద్యం మత్తులో అమ్మాయిలకు జరగరానిది ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఈ సంఘటనను తప్పుదా వ పట్టించడం కోసం యాజ మాన్యం అక్కడ పనిచేస్తున్న వార్డెన్ రవిశం కర్‌పైన అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. రవిశంకర్‌తో పాటు విద్యాసంస్థల ప్రిన్సిపాల్, యాజమా న్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఫీజులు లక్షల రుపాయిలు వసూలు చేస్తున్నా వి అ క్కడ ఏమి కష్టాలు ఉన్నాయని కనీసం తెలుకోకుండా నిర్లక్ష్యంగా ఉన్న వి ద్యాసంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత లో అనంతపురంలోని కొన్ని విద్యాసంస్థల్లో ఇలాంటి సంఘటనలు జరిగినా జిల్లా ఇన్ ఛార్జ్ డీఈవో నోటీసులకే పరిమితమై కొన్ని విద్యా సంస్థలపై చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆధారాలు పూర్తిగా ఇన్‌ఛార్జ్ డీఈవోకి విద్యార్థులు తెలియజేశారని, ఆ ఆధారాలతో సంసిద్ స్కూల్ గుర్తి ంపును రద్దు చేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డి మాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిం చా రు. అదే విధంగా ప్రైవేట్ విద్యాసంస్థలకు వత్తాసుగా పనిచేస్తున్న ఇన్‌ఛార్జ్ డీఈవోపై కేసు నమోదు చేయాలని అనంతపురం టూ టౌన్ పోలీసులకు నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సి ద్దు, గిరి, భీమేష్, సోము, చంద్రకాంత్, నందన్, ఏఐఎస్ ఎఫ్ నాయకులు వంశీ, మంజు, పవన్, హరి, విశ్వ, రారాజు, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

ఒక మిలియన్ దుప్పట్ల పంపిణీ లక్ష్యంగా రెవెన్యూ ఎనర్జీ గ్లోబల్ పిఎల్సీ

దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబిస్తున్న దృశ్యం

అనంతపురం, జనవరి 29 ప్రభాతవార్త బ్యూరో

గిఫ్ట్ వార్మ్‌త్ యొక్క 9న ఎడిషన్‌ను ప్రారంభించినట్లు ప్రముఖ డీకార్బనైజేషన్ సొల్యూషన్స్ కంపెనీ అయిన రెవెన్యూ ఎనర్జీ గ్లోబల్ పిఎల్సీ తెలిపింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, చలికాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందు లను ఎదుర్కొంటారు, కొన్ని సందర్భాలలో అవి మరణాలకు కూడా దారితీస్తా యి. ప్రభుత్వ అధికారుల సహకారంతో రెవెన్యూ ఉద్యోగులు చలిగాలులు అధికంగా ఉండే నిర్దిష్ట జిల్లాలో అత్యంత అవసరమైన వారిని గుర్తించి, వారి జీవితాలకు సాంత్వన చేకూర్చేందుకు దుప్పట్లు పంపిణీ చేస్తారు. సస్టైనబిలిటీ సహా వ్యవస్థాపకురాలు, చైర్‌పర్సన్ వైశాలి నిగమ్ సిన్హా మాట్లాడుతూ.. శీతోష్ణస్థితి సంక్షోభం ఇటీవలి సంవత్సరాలతో చలి గాలుల తీవ్రతను అధికం చేసింది. తీవ్రమైన శీతోష్ణస్థితి హెచ్చు తగ్గుల కారణంగా లక్షలాది మంది ప్రజ లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కమ్యునిస్టులు తిరిగి ఇవ్వడానికి రెన్యూ లో మేం ఎల్లప్పుడూ విశ్వశిస్తున్నాం. కఠినమైన శృతాకాలం నెలలో అట్టడుగు వర్గాలకు అండగా నిలిచేందుకు మా ప్రయత్నంలో గిఫ్ట్ వార్ మత్ ఒక చిన్న అడుగు. ఈ సంవత్సరం, మేం అవసరమైన చాలా మంది వ్యక్తులను చేరుకో వడానికి మా ప్రయత్నాలను పెం చాం. ఈ ప్రయత్నంలో ఎంతో భావోగ్వే గంతో నిమగ్నమై, స్థానిక అధికా రులతో కలిసి ఈ ప్రయత్నాన్ని బాగా విజయవ ంతం చేయడానికి కృషి చేస్తున్న మా ఉద్యోగుల పట్ల మేం గర్వి స్తున్నాం అని అన్నారు. భారతదే శంలో ఎవరూ చలితో బాధపడ కూడదు అనే దృక్పథంతో 2015లో ప్రారంభజ ంచబడిన గిఫ్ట్ వార్మ్‌త్ ప్రచార కార్యక్రమం, దేశంలో తీవ్రమైన చలికాలంలో స్థానిక కమ్యునిటీల అవసరాలను తీర్చడానికి సుస్థిర ంగా అభివృద్ధి చెం దింది. కంపె నీ ఇప్పటి వరకు 6,25,000 దుప్పట్లను పంపిణీ చేసింది. 2025 నాటికి బలహీన వర్గాలకు 1 బిలియన్ దుప్పట్లను అందించాలనే లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు.

బిజెపిలో చేరిన ముద్దలాపురంగ్రామం నుంచి 20 కుటుంబాలు

- సాధారణంగా ఆహ్వానించి జిల్లా బాజాపా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు ఉరవకొండ నియోజకవర్గం కన్వీనర్ కొనకొండ్ల రాజేష్

భాజాపాలో చేరిన ముద్దలాపురం గ్రామ ప్రజలు

కూడేరు, జనవరి 29 ప్రభాతవార్త

అనంతపురం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలోజిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, ఉరవకొండ నియో జకవర్గం ఇన్‌చార్జ్ కొనకొండ్ల రాజేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి పాల్గొనడం జరిగింది. ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలానికి చెందిన ముద్దలాపురంగ్రామంలో బిజెపి సిద్ధాంతాలు ఆశయాలు నచ్చి దాదా పు 20 మంది కుటుంబ సభ్యులు జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు, ఉరవకొండ నియోజకవర్గం అసెంబ్లీ ఇన్‌చార్జ్ కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో భారతీయ జనతాపార్టీలో చేరారు. ఓబులేసు ఆదినారాయణ, లక్ష్మినారాయ, భరత్‌ప్రసాద్ తదితర 20 మంది కుటుంబ సభ్యులు చేరారు. అలాగే సోమ వారం కూడేరు మండల ప్రధాన కార్యదర్శిగా ముద్దలాపురం గ్రామానికి చెందిన సుధాకర్ స్వామిని, జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు నియ మించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, విశ్వనాథ్, రాష్ట్ర కార్యదర్శి సభ్యులు కిరణ్‌కుమార్ గౌడ్, లక్ష్మినారాయణ, వెంకటేష్ నాయక్, మేఘనాథ్, మాలపాటి హరి, వన్నూరు స్వామి, మనోహర్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈ సం దర్భంగా మండల ప్రధాన కార్య దర్శిగా ఎన్నికైన సుధాకర్ స్వా మి మాట్లాడుతూ. భారత ప్రధా ని నరేంద్రమోదీ అమలు చేసు న్న టువంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై 500 సంవత్సరాల నాటి కాలం ఉత్తర ప్రదేశ్‌లో అయోధ్య రామాలయం నిర్మాణం చేపట్టడం ఎంతో కీర్తించదగ్గ విషయమని, భారతదేశం మరింత అభివృద్ధి చెందాలంటే ఒక్క బిజెపి భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఒక్కడేనని, నాకు పార్టీ ఇచ్చిన బాధ్యతను ముందుకు తీసుకొని వెళతానని పార్టీ కోసం హర్నిశలు పనిచేస్తానని, రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా సుధాకర్ స్వామి తెలియజేశారు.

ఏపిటిఎఫ్ నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

జి.వెంకటేష్, ఎస్.సిరాజుద్దీన్

అనంతపురం న్యూటౌన్, జనవరి 29 ప్రభాతవార్త

నగరంలోని ఆర్ట్స్ కళాశాల డ్రామా హాల్ ఆదివారం ఏపిటిఎఫ్ అనంత పురం జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్ష తన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షు రాలు చిన్నపాటి మంజులతోపాటు రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు కె.రవికు మార్ ఆధ్వర్యంలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన జిల్లా అధ్య క్షులుగా రాయల్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.సిరాజుద్దీన్, ఉపా ధ్యక్షులుగా నాగరాజు, మోహన్‌రెడ్డి, బొమ్మయ్య, పాపిరెడ్డి, గాయత్రి, సతీష్, కార్యదర్శిలుగా డేనియల్, నరేష్, రాష్ట్ర కౌన్సిలర్లుగా బి.వెంకటేశ్వర్లు, హనుమప్ప, రామాంజినేయులు, సర్దార్‌వలి, రమణ, అంజలీదేవి, సుభద్ర, హేమావతి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా వన్నప్ప, కె.రవి, కార్యవర్గ సభ్యల్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపట్ల అవలంభిస్తున్నటువంటి నిరంకుశ వైఖరి తగదన్నారు. దీనికి నిరసనగా ఫిబ్రవరి ఒకటో తేదిన రాష్ట్రం లోని అన్ని జిల్లాల కలెక్టరేట్‌కార్యాలయాల ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ సోదరులు కదలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా పిఆర్‌సి అమలు చేయాలని లేదా ఐఆర్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

రైతులకు నష్ట పరిహారం చెల్లించండి

తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

రాప్తాడు, జనవరి 29 ప్రభాతవార్త

సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులకు పంట నష్ట పరిహారం ఇన్సురెన్స్, సబ్సిడి ఇవ్వాలని అలాగే వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించి వంద రోజులు పూర్తి అయిన వారికి 200 రోజులు పని ది నాలు కల్పించాలని స్థానిక ఎమ్మార్వోకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాప్తాడు కమిటీ సభ్యులు ఎం.పోతులయ్య మా ట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకుంటామనిరైతు ప్రభుత్వం అన్ని గొప్పలు వచ్చిన సందర్భంగా రైతులకి వరాలు ఇస్తారని యావత్ రైతాంగ మంతా ఎదురు చూసింది అన్నారు. కానీ ఒకరినొకరు దూషించుకోవడం తప్ప కనీసం గతంలో రైతులకు ప్రకటించిన 250 కోట్ల రూపాయలు ఇప్పటి వరకు రైతులకు అంద లేదన్నారు. ఇప్పటికైనా రైతు రుణాలు మాఫీ చేసి పంట నష్ట పరిహారం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో పోతలయ్య, శ్రీరాములు, నారాయణ, సుబ్బిరెడ్డి పాల్గొన్నారు.

టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

ప్రిన్సిపాల్ సెక్రెటరీ వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అనంతపురం న్యూటౌన్, జనవరి 29 ప్రభాతవార్త

పాఠశాల విద్యలోని ఉపాధ్యా యుల సమస్యలను పరిష్కరించా లని వైఎస్ఆర్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.అశోక్‌కుమా ర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం విజయవాడలోని ప్రిన్సిపాల్ సెక్రె టరీ ప్రవీణ్ ప్రకాష్‌కు వినతి పత్ర ం అందజేశారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ.. డిఎస్‌సి-2003 ద్వారా నియామకం పొందిన ఉపాధ్యాయులకు ఓపిఎస్, మిగిలిన సిపిఎఇస్ ఉద్యోగులకు జిపియస్, సిపి యస్ కంటే ఏ విధంగా మెరుగ్గా ఉంటుందో ఒక వర్క్‌షాప్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ లోపు ఫిట్‌మె ంట్ ప్రకటించి పిఆర్‌సి ప్రకటించాలని (లేదా) ఐఆర్ వెంటనే ప్రకటిం చాల న్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎన్జీఓ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, వైఎస్ ఆర్ టిఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి, స్టేట్ ఆడిటర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మూడు రోజుల వర్క్‌షాప్ ప్రారంభం

మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ డిఈఓ వి.నాగరాజు

అనంతపురం న్యూటౌన్, జనవరి 29 ప్రభాతవార్త

నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్2 అటల్ టింకింగ్ ల్యాబ్ మూడు రోజుల వర్క్‌షాప్‌ను ఇన్‌చార్జ్ డిఇఓ వి.నాగరాజు ప్రారం భించారు. అటల్ టింకింగ్ ల్యాబ్స్ కు చెందిన ఐదు పాఠశాలకు విజ్ఞాన ఆశ్రమం, యునిసెఫ్ వారి సౌజన్య ంతో మూడు రోజుల వర్క్ షాప్ మొ దలైంది. ఈ వర్క్‌షాప్‌లో గార్లదిన్నే, పామిడి, రాప్తాడు మోడల్ పాఠశాల కు చెందిన 25 మంది విద్యార్థులు, కురుగుంట అంబేద్కర్ గురుకుల పాఠశా లలకు చెందిన పది మంది విద్యార్థులకు విజ్ఞాన్ ఆశ్రమంకు చెందిన మనోజ్, శ్రీకృష్ణ సైన్స్‌కు చెందిన ప్రాజెక్టులు అటల్ టేకింగ్ ల్యాబ్స్‌లో ఎలా చేయాలో వివరించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ డీఈఓ మాట్లాడుతూ.. అటల్ ల్యా బ్స్‌ను విద్యార్థులు పూర్తిగా వినియోగించుకుని స్థానికంగా గుర్తించిన సమస్య లకు శాస్త్రీయ పరిష్కారాలను కనుగొనాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యునిసెఫ్ కోఆర్డినేటర్ సుదర్శన్, సైన్స్ అధికారి బాలమురళి కృష్ణ, ప్రధానో పాధ్యాయులు నవీదా, ఆయా పాఠశాలల నోడల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శింగనమల సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌ను కలిసిన టిడిపి నేతలు

సిఐ శ్రీధర్‌ను సన్మానిస్తున్న టిడిపి నేతలు

శింగనమల, జనవరి 29 ప్రభాతవార్త

ఇటీవల శింగనమల సర్కిల్ ఇన్స్ పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీధ ర్‌ను, ఎస్ఐ చంద్రశేఖర్‌ను సోమ వా రం మండల కేంద్రంలోని సర్కిల్ కార్యా లయంలో టిడిపి అధికారప్రతినిధి బ్యా ళ్ల సుదర్శన్, చిన్న జలాలపురం సుధా కర్, గురుగుట్ల దైవయత్నం, బం డమీదపల్లి చెంద్రాయుడు శాలువ కప్పి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి : అపస్

అనంతపురం న్యూటౌన్, జనవరి 29 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (అపస్) అనంతపురం జిల్లా కార్యవర్గ సమావేశం సోమవారం సాయంత్రం 6 గంటలకు జిల్లా కార్యాలయంలో నిర్వ హించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రగౌరవ సలహాదారులు టి.వెం కటేశ్వరప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లాలో ఆగిపోయిన ఇంగ్లీష్ పదో న్నతులు వెంటనే చేపట్టాలని ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు యాప్‌ల భారాన్ని పూర్తిగా తొలగించి బోధనేతర పనులు తగ్గించాలని ప్రభు త్వాన్ని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కార్యదర్శి బి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. డిఏ బకాయిలు, సిపిఎస్ అరియర్స్, ఏపిజి ఎల్ఐ సంబంధిత సెలవు నగదు తది తర బకాయిలను ఉద్యోగ, ఉపాధ్యాయులకు వెంటనే చెల్లించాలని ప్రభు త్వా న్ని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి మాట్లాడుతూ.. నాడు -నే డు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసే విధంగా పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి మాట్లాడుతూ.. ప్రతిపక్ష హోదాలో ఇచ్చిన మాట ప్రకారం సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని, 12వ పిఆర్‌సిని కమిటీలతో కాలయాపన లేకుండా తొందరగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతో అభివృద్ధి వేగవంతం

- ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ముందుకెళ్ళండి - ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి

మాట్లాడుతున్న మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర

పామిడి, జనవరి 29 ప్రభాతవార్త

అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయం సాధించటం ద్వారానే అభివృద్ధి వేగవంతం అవుతుందని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ భోగాతి మురళీమో హన్‌రెడ్డి అధ్యక్షతన ఎంపిడిఓ ప్రభాకర్‌నాయక్ ఆధ్వర్యంలో సోమవారం మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి, ప్రజాసం క్షేమానికి ప్రభుత్వం పాటుపడుతోందని తెలిపారు.

అధికారులు ప్రజాప్రతి నిధులు సమన్వయంతో సంక్షేమ పథకాలను ప్రజల ధరికి చేరుస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాల్సిన అవసరం ఎంతైనావుంద న్నారు. అనంతరం రెవె న్యూ, వ్యవసాయం, విద్య, స్త్రీ శిశు సంక్షేమం, ఏపిసిపిడిసిఎల్, పంచా యతీరాజ్, మహాత్మాగాంధీ ఉపాదిహామి పథకం శాఖల అధికారులు తమ తమ శాఖల పరిదిలో జరుగుతున్న జరు గబోయే అభివృద్ధి కార్యక్ర మాల ను వివరిస్తూ సభ్యులు లేవనెత్తిన అంశాలపై వివరణ ఇచ్చారు. ఈసమావేశంలో వైస్ ఎంపీపీలు నక్కా సౌభాగ్యమ్మ, కాయల మహేష్, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మినారాయణరెడ్డి, ఈఓఆర్‌డి శశికళ, మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర, ఏపి సిపిడిసిఎల్ ఏఈ మధు సూదన్, ఎంఈఓ జయానాయక్, పంచాయతీరాజ్ జేఈ బాల కృష్ణ, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, గ్రామపంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

యువత రాజకీయాల్లోకి రావాలి

మాట్లాడుతున్న నెహ్రూ యూత్‌కేంద్రం వారు

అనంతపురం న్యూటౌన్, జనవరి 29 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ ఎస్ఎస్ యూనిట్-2 ప్రగతి ప థం యూత్ అసోషియేషణ్, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ న ెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యం లో స్థానిక నెహ్రూఐ యువ కేంద్రం మీటింగ్ హాల్లో మాక్ యూత్ పార్లమెం ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా నెహ్రూ యూత్‌కే ంద్రంప్రోగ్రాం ఇన్‌చార్జ్ జి.శ్రీనివాసులు,జాతీయ యువ అవార్డు గ్రహీత బిసాటిభరత్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.వి ష్ణుప్రి య, అనంతపురం అర్బన్ బ్యాంకు డైరెక్టర్‌సుధాకర్ రమేష్, రాష్ట్రపతి అవా ర్డు గ్రహీత బిసాటి జీవన్‌కుమార్, జయమారుతి, ఆర్ట్స్ కళాశాల లెక్చ రర్ అచ్యుతానంద్, యువనాయకులు రాజశేఖర్ గౌడ్ పాల్గొని అంబేద్కర్ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ప్రజాపతినిధిగా మారి ప్రజల సమస్యలపై పోరాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క యువతకు ప్రశంసా పత్రాలు అందజే శారు. ఈ కార్యక్రమంలో ప్రతి పథకం యూత్ అసోషి యేషన్, ఎస్సార్ ఎడు య్కేషనల్ సొసైటీ సభ్యులు, ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన వడ్డెర నాయకులు

నారా లోకేష్‌బాబుతో వడ్డెర సంఘం నాయకులు

అనంతపురం కల్చరల్, జనవరి 29 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు స్వగృహంలో పుట్టపర్తి నియో జకవర్గం టిడిపి సీనియర్ నాయ కులు, విజయవాడలో ఉండవల్లి చెంత కరకట్టలో ఉన్న పి.సి. గంగ న్న, చింతమానిపల్లి లక్ష్మినాయు డు, శ్రీ సత్యసాయి జి ల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు జరిపిటి కృష్ణమూర్తి, టికెట్ ఆశిస్తున్న దళవాయి కుటుంబ సభ్యులు దళవాయి వెంకటనారాయణ, వడ్డే సిమెంట్ పోలన్నలు కలిసి నియోజకవర్గపు రాజకీయ పరిణామాలపై చర్చించారు. నియోజ కవర్గ లో తాజాగా జరుగుతున్న రాజకీయ సమీకరణలపై, పార్టీ విజ యావ కాశాలపై చర్చించారు. అనంతరం నారా లోకేష్ బాబు ఆశావహులు దళవా యి వెంకటనారాయణ, వడ్డే సిమెంట్ పోలన్నతో విడివిడిగా సమావే శమై వారికి పుట్టపర్తి నియోజక వర్గంలో విస్తృతంగా పర్యటించి తెలుగుదేశం పార్టీని బలపరిచి రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయ దుదుబి మోగే లా ఓటర్లు చైతన్య పరిచి తమరు నిర్వహించే సేవా కార్యక్రమాలతో మీ ఉనికిని నియోకవర్గ వ్యాప్తగా విస్తరించేలా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశి ంచినట్లు అందులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బుధవారం నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటించనున్నారు.

అసత్య ప్రచారాలు మానుకోండి

పరందామరెడ్డి

శింగనమల, జనవరి 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఉల్లికల్లు గ్రామంలో మట్టిరోడ్డు నిర్మాణానికి మంజూరైన ఎంపి నిధులు 10 లక్షలతో 1.25 కిలోమీటర్లు రోడ్డు వేశామని వైసీపీ నేత పరందామరెడ్డి పేర్కొన్నారు. సోమ వారం ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడు తూ.. ప్రభుత్వం సూచించిన కొలతల మేరకు తా ము మట్టిరోడ్డు వేశామని, అయితే అక్కడికే ఆగిపోతే రైతులు ఇబ్బందిపడతారన్న ఆలోచనతో పొలాలు ఉన్న చివరి వరకు రోడ్డు వేయడం జరిగిందన్నారు. అనవసరంగా నిరాదార ఆరోపణలు చేస్తున్నారని, నేను విచారణకు కూడా సిద్ధమన్నారు. రైతులతో డబ్బులు తీసుకున్నానని, రోడ్డు వేయాలేదని అసత్య ప్రచారాలు మాను కోవాలని రాజకీయాల కోసం కాస్తో కూస్తో గ్రామాన్ని అభివృద్ధి చేయా లనుకున్న వారిని సైతం ఇటువంటి రాతలు రాసి ఇబ్బంది పెట్టడం సమంజసం కాదని ఆయన తెలిపారు.

సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై వినతిపత్రం అందజేత

తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తు సిపిఎం నాయకులు

కూడేరు, జనవరి 29 ప్రభాతవార్త

సోమవారం స్థానిక మండల కేంద్రం లోని తహశీల్దారు కార్యాలయంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులకు పంట నష్ట పరిహారం ఇన్సురెన్స్, ఇన్ పుట్ సబ్సిడి, ఇవ్వాలని అలాగే వ్యవ సాయ కూలీలకు ఉపాధి హామీలు కల్పి ంచి, వంద రోజులు పనిపూర్తి అయిన వారికి 200 రోజులు పని దినాలు కల్పి ంచాలని స్థానిక మండల తహశీ ల్దారు శేషారెడ్డికి వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతు లను ఆదుకుంటామని రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న రైతుల కు చేసిందేమీ లేదన్నారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించి వందరోజులు ఉపాధిహామీ పనులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

చిన్న జలాలపురంలో సిపిఐ నూతన కమిటీ ఎంపిక

మాట్లాడుతున్న నారాయణస్వామి

శింగనమల, జనవరి 29 ప్రభాతవార్త

మండలపరిధిలోని చిన్న జలా లపురం, నాగలగుడ్డ